## Biological control is the sustainable solution for Southeast Asian thrips problem in chillies

Southeast Asian thrips, Thrips parvispinus has become a major threat in chillies hampering its production and productivity. To control these thrips, farmers in Andhra Pradesh and Telangana are using several chemical pesticides at frequent intervals due to which pest resistance and pesticide residue has become a concern for chilli exports. For this, Dr. Kolla Sreedevi, Principal Scientist at ICAR-NBAIR briefed the farmers about benefits of biological control and emphasized that biological control is the viable alternative option to manage the thrips population in chillies effectively.She has also highlighted the biopesticides and attractants developed at the Institute for effective management of thrips and urged farmers to reduce chemical pesticides usage and adopt biocontrol and its compatible technologies.



నల్లతామర పురుగులకు విరుగుడు

# జీవ నియంత్రణే

**పదే పదే రసాయనాల వాడకంతో నిరోధక శక్తిని పెంచుకుంటున్నాయ్**

**రైతులు సంయమనం పాటించాలి**

**'ఈనాడు'తో ఎన్‌బీఏఐఆర్ ప్రధాన శాస్త్రవేత్త కొల్లా శ్రీదేవి**

ఈనాడు - అమరావతి

తెలుగు రాష్ట్రాల్లో రైతులకు అధిక ఆదాయాన్నిచ్చే మిర్చి పంటలో నల్లతామర పురుగు సమస్యగా మారింది. దీని నివారణకు రైతులు పలు రసాయన మందులు వాడుతున్నా.. పెద్దగా ఫలితం ఉండటం లేదు. పదేపదే వాడడంతో పురుగులు నిరోధకశక్తిని పెంచుకుంటున్నాయి. మరోవైపు వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు ఉండడంతో విదేశీ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా జీవ నియంత్రణ విధానం అనుసరిస్తే నల్లతామర బెడదను అధిగమించొచ్చని భారత వ్యవసాయ పరిశోధన మండలి అనుబంధ సంస్థ.. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ ఇన్సెక్ట్ రిసోర్సెస్ (ఎన్‌బీఏఐఆర్) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కొల్లా శ్రీదేవి చెబుతున్నారు. గుంటూరు లాంఫామ్‌లో మిర్చి ఎగుమతుల పరిరక్షణపై నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరైన ఆమె 'ఈనాడు'తో ముఖాముఖి మాట్లాడారు.

**? మిర్చి పంటలో నల్లతామర పురుగు నివారణకు మీరు సూచించే మార్గాలేంటి?**

**సమాధానం:** ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మిరపలో నల్లతామర పురుగు నివారణకు రైతులు రసాయనాలు అధికంగా చల్లుతున్నారు. దీనికి బదులు జీవనియంత్రణ విధానంలో శిలీంధ్ర నాశినులు, మిత్రపురుగుల ద్వారా పురుగులను నివారించటంపై దృష్టి సారిస్తే మంచిది. మా సంస్థ పరిశోధనల్లోనూ ఇదే స్పష్టమైంది. మా సంస్థ బాసిల్లస్ ఆల్బస్, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ బ్యాక్టీరియా జాతులను కలిపి కొత్త 'మైక్రోబియల్ కన్సార్షియం'ను అభివృద్ధి చేసింది. ఈ ద్రావణం లీటరు నీటికి 6 మిల్లీలీటర్ల చొప్పున కలిపి మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలి. దీంతో తామర పురుగులను 26 నుంచి 28 గంటల్లో నివారించొచ్చు. ఈ జీవనాశకాలు మొక్కల

(మిగతా 11లో)